ప్రజాశక్తి
గురువారం 10 ఆగస్టు 2023 8 పేజీలు
గుంటూరు పల్నాడు

సామూహిక అత్యాచార ఘటనలో

దోషులకు 20 ఏళ్ల జైలు

వార్త మెయిన్‌లో

కొలకలూరు సబ్ స్టేషన్‌లో ధ్వంసమైన కుర్చీలు

విద్యుత్ కోతలపై సబ్‌స్టేషన్ ముట్టడి - రోడ్డుపై ఆందోళన

3 లో

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాలు

వార్తలు లోపలి పేజీల్లో

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో బిజెపిని గద్దె దింపాలి

కనీస మద్దతు ధర చట్టం చేయాలి - డిఆర్ఓ ద్వారా రాష్ట్రపతికి అఖిలపక్ష రైతు సంఘాలు వినతి

గుంటూరులో డిఆర్ఒకు వినతిపత్రం ఇస్తున్న అఖిల పక్ష రైతు సంఘా నాయకులు

సీనియర్ నాయకులతో కలిసి పాదయాత్రలో లోకేష్

ప్రజల్ని కలుస్తూ.. వినతులు వింటూ..

ఉత్సాహంగా లోకేష్ పాదయాత్ర - కొండమోడు నుంచి మాచాయపాలేనికి నడక

ప్రజాశక్తి - పిడుగురాళ్ల/ రాజుపాలెం/బెల్లంకొండ

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర బుధవారం రాజుపాలెం, బెల్లంకొండ మండలాల్లో కొనసాగింది. తొలుత కొండమోడు నుంచి ఆయన పాదయాత్ర ప్రారంభమై మాచాయపాలెం గ్రామం వరకు నిర్వహించారు. తొలుత లోకేష్‌ను కొండమోడు గ్రామస్తులు కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ గ్రామం కోటనెమలిపురి పంచాయతీలో ఉందని, ఈ గ్రామానికి ప్రత్యేక పంచాయతీని ఏర్పాటు చేయాలని కోరారు. తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు

2లో

NGI ESTD - 2001
NEWTON'S GROUP OF INSTITUTIONS
Approved by AICTE, New Delhi - Affiliated to JNTUK, Kakinada.
J.SRINIVASA REDDY B.Tech
Secretary & Correspondent
NEWTON'S INSTITUTE OF ENGINEERING
Counselling Code : NEWT
NEWTON'S INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
Counselling Code : NEWS
K.NAGARJUNA REDDY MS (USA)
MLA - MARKAPURAM
Director - Newton's Group of Institutions

Training & Placement Cell
286+ Placement Offers
94% Placements
6.5 Lakhs Maximum Salary
4.5 Lakhs Average Salary



30+ Recruiters
Placement Records 2022-2023
Top Recruiters

FEATURES
- SC/ST/OBC Govt. Scholarships
- Digital Classroom & Library
- Peronal Care through Mentorship
- Training on Latest Trends of Engineering to meet Industries Expectations
- Play Ground, Gym & Swimming Pool
- Training & Placement Cell
- Direct admission to BE-2nd year
- Wi-Fi Internet Connectivity
- Modern Girls & Boys Hostel
- Fully modern & well equipped computer centre having more than 400 Computers with Internet Facility

Counselling Code : NEWT
Under Graduate - B.Tech
- Electronics & Communication Engg - 60
- Computer Science & Engg - 180
- Electrical & Electronics Engg - 60
- AI & ML - 60
(Artificial Intelligence & Machine Learning)
Diploma
- DECE (Electronics) - 60
- DEEE (Electrical) - 120
- DCME (Computers) - 120

Counselling Code : NEWS
Under Graduate - B.Tech
- Electronics & Communication Engg - 120
- Computer Science & Engg - 180
- Electrical & Electronics Engg - 60
- Mechanical Engg - 60
- Civil Engg - 60
Diploma
- DME (Mechanical) - 120
- DCE (Civil) - 120
- DCME (Computers) - 60

For Admissions Contact :
94944 70866, 94944 70788
94944 70795, 94944 70804
94944 70808, 94944 70809

పోలీసు జాగిలానికి నివాళులర్పిస్తున్న అదనపు ఎస్పీ

పోలీసు జాగిలం జ్యోతి మృతి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : అనారోగ్యంతో మృతి చెందిన పోలీస్ జాగిలం 'జ్యోతి'కి జిల్లా అదనపు ఎస్పీ (ఎఆర్) రామచంద్రరాజు, ఇతర పోలీసు అధికారులు బుధవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ 2014లో జన్మించిన లాబ్రడార్ రిట్రీవర్ జాతికి చెందిన ఆడ జాగిలం 'జ్యోతి' అప్పటి గుంటూరు రూరల్ జిల్లా (ఇప్పటి పల్నాడు జిల్లా)లోని జిల్లా భద్రతా విభాగంలో విధి నిర్వహణ ప్రారంభించిందని చెప్పారు. ఎనిమిదేళ్లపాటు అనేక మంది వీవీఐపీ, వీఐపీ భద్రత విధులలో విశేష సేవలు అందించడంతోపాటు పోలీస్ ఉన్నతాధికారుల ప్రశంసలను పొందిందని చెప్పారు. వయస్సు రీత్యా కొంత కాలంగా ఆరోగ్య పరిస్థితి క్షీణించి మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంటి ఆర్ఐ రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : జాతీయ నులిపురుగులు నియంత్రణ దినోత్సవం సందర్భంగా 2వ విడత మాత్రల పంపిణీని గురువారం చేపడతామని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ జి.శోభారాణి చెప్పారు. ఈ మేరకు తన ఛాంబర్‌లో బుధవారం అధికారులతో సమీక్షించారు. మధ్యాహ్నం భోజనం అనంతరం 1-5 ఏళ్ళ లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో సగం (200 ఎంజి) ఆల్బెండజోల్ బిల్లను మెత్తగా చేసి నీళ్లలో కలిపి జాగ్రత్తగా ఇవ్వాలని చెప్పారు. ఎలిమెంటరీ స్కూల్, హైస్కూల్స్, జూనియర్ కళాశాలల్లో మొత్తం టాబ్లెట్ (400 ఎంజి) నమిలి మింగించాలన్నారు. బిళ్లలు వేసుకున్న అరగంట వరకూ వారిని పరిశీలనలో ఉంచాలని, మాత్రలు వేసుకున్న వారికి చర్మంపై దద్దుర్లు, కళ్లు తిరగడం, వాంతులు, కడుపునొప్పి వంటివి ఉంటే వెంటనే సంబంధిత ఆరోగ్య కార్యకర్తలు/వైద్యాధికారులకు వెంటనే తెలియజేసి 108 ద్వారా సమీపంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు లేదా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు తరలించాలని చెప్పారు. అయితే ఇలాంటి సమస్య గతంలో ఎప్పుడూ రాలేదని గుర్తు చేశారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

ప్రజాశక్తి - రెంటచింతల : మండల కేంద్రమైన రెంటచింతలలోనే గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో బుధవారం ప్రపంచ ఆదివాసి సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ మోదుగు శ్రీనివాసులరెడ్డి మాట్లాడారు. ఆదివాసి దినోత్సవం జరపాలని ఐక్యరాజ్యసమితి 1994లో నిర్ణయించిందని, ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు గొప్పగా ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా హాస్టల్‌కు రూ.25 వేలతో వంట పాత్రలను శ్రీనివాసులరెడ్డి అందించారు. ఇప్పటికే రూ.1.80 లక్షలతో ఆరు కంప్యూటర్లను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యమేరి, నారాయణమ్మ, సత్తార్ బేగం పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధికోసం ప్రజల్లో బిజెపి మతం చిచ్చు

- **అన్ని రంగాల ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని సంఘాల పిలుపు**
- **క్విట్ కార్పొరేట్, సేవ్ ఇండియా, సేవ్ అగ్రికల్చర్ పేరుతో ప్రదర్శన**

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుల, మతాలను అడ్డం పెట్టుకొని ప్రజల మధ్య చిచ్చులు రేపుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ విమర్శించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ - సేవ్ ఇండియా - సేవ్ అగ్రికల్చర్ పేరుతో సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో బుధవారం నిరసన చేపట్టారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన సభకు కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు అధ్యక్షత వహించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ మణిపూర్ మూడు నెలలుగా తగలబడుతున్నా కేంద్రం తీరు సిగ్గు చేటన్నారు. మణిపూర్ ఘటనలు జరుగుతుండగానే ఒరిస్సాలో మత ఘర్షణలు జరగటం బాధాకరమన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు గంగవరం పోర్టు ద్వారా రావలసిన ముడి సరుకును నిలుపుదల చేయటం వలన ఉత్పత్తి తగ్గిందని విశాఖ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఉక్కు పరిశ్రమ పోరాటంలో అరెస్టులను తీవ్రంగా ఖండించారు. బిజెపి ఆకృత్యాలను తిప్పికొట్టి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల ప్రజలు, అభ్యుదయ భావాలు కలిగిన ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను, వ్యవసాయాన్ని, కార్మిక చట్టాలను కాపాడుకోవాలన్నారు.

సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.సుకుమారి మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, వ్యవసాయ రంగ చట్టాలను తుంగలో తొక్కుతున్న మోడీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దేశ ప్రజలను మోడీ మోసం చేశారని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో సాగు భూమి పరాయికరణ అవుతుందని, భూమి సాగు చేసే వారికి భూమిని పంపిణీ చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసైన్మెంట్ చట్టాన్ని సవరించి భూములపై హక్కులు కల్పించి అమ్ముకునేందుకు ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. కౌలుదారి విధానం పెరుగుతున్న క్రమంలో వ్యవసాయ రంగంలో దోపిడీ ఎక్కువైతుందని ఆవేదన వ్యక్తం చేశారు భూమిలేని ప్రతి కుటుంబానికి రెండు నుంచి మూడు ఎకరాలు పంపిణీ చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ నూటికి 70 శాతంగా ఉన్న కర్షకులను వ్యవసాయాన్ని కాపాడాలన్నారు. మోడీ అవలంభిస్తున్న కార్మిక , కర్షక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ ప్రధాని మోడీకి దేశాన్ని పాలించే అర్హత లేదన్నారు. ప్రజల ద్వారా చేసే పోరాటాలతో దేశాన్ని వదిలిపెట్టి పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఏవో చంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సిలార్ మసూద్, పి.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, ఎన్.రామారావు, రామకృష్ణ, మస్తాన్‌వలి, కె.ఏడుకొండలు, కోటా నాయక్, కె.ఆంజనేయులు, రబ్బాని, శ్రీను పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయంలో ఏవో చంద్రారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజల్ని కలుస్తూ.. వినతులు వింటూ..

(మొదటి పేజీ తరువాయి)

పడుతున్నామని, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని విన్నవించారు. 30 ఏళ్లుగా అటవీ భూమిలో నివాసం ఉంటున్న వీరమ్మకాలనీ, టిఎన్ నగర్ ప్రజలకు ఇంటి పట్టాలు ఇప్పించాలన్నారు. అధికారంలోకి వచ్చాక సమస్యలు పరిష్కారానికి లోకేష్ హామీనిచ్చారు. రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. టిడిపి హయాంలో చేపట్టిన గోదావరి, పెన్నా నదుల అనుసంధాన పథకం నిలిచిపోయిందని, ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.

పాదయాత్ర తొలుత రాజుపాలం మండలంలోకి ప్రవేశించగానే మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు కోడెల శివరాం, మల్లేశ్వరరావు తదితరులు ఘనస్వాగతం పలికారు. పాదయాత్రలో లోకేష్ వెంట కన్నా నడిచారు. చౌటపాపాయపాలెంలో జరిగిన బహిరంగ సభలో కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర సంపద మొత్తాన్ని ఏకీకృతం చేసి జగన్మోహన్‌రెడ్డి ప్రైవేట్ లిమిటెడ్ మాత్రమే దోచుకుంటోందన్నారు. జగన్‌ను చూసి వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ప్రజల రక్తాన్ని పీల్చేస్తున్నారని దుయ్యబట్టారు. వైసిపి నాయకుల దోపిడీకి పోలీసులు సహకరిస్తున్నారని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు వెళ్లినప్పుడు చిత్తూరు జిల్లాలో వైసిపి నాయకులు రాళ్లదాడి చేయడమే కాకుండా హత్యాయత్నం కేసులు నమోదు చేశారని, ఇలాంటి దుర్మార్గపు పాలకులను గద్దె దించాల్సిన అవసరం ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని, సత్తెనపల్లి నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు.

పెదకూరపాడు నియోజకవర్గం బెల్లంకొండ మండలంలోకి పాదయాత్ర ప్రవేశించింది. నాగిరెడ్డిపాలెం వద్ద లోకేష్‌కు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఘనస్వాగతం పలికారు. సమస్యలపై నాగిరెడ్డిపాలెం గ్రామస్తులు లోకేష్‌కు విన్నవించారు. గ్రామంలో ఉప్పునీరు వస్తుండటంతో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందన్నారు. గ్రామంలోని 130 ఎకరాల చెరువులో కొంత భాగాన్ని మంచినీటికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. మురుగునీటి సమస్య ఉందని, సైడు కాల్వలు ఏర్పాటు చేయాలని కోరారు. తరువాత బెల్లంకొండ గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, మురుగునీరు వెళ్లే మార్గంలేక దుర్గంధం వస్తోందని వివరించారు. బెల్లంకొండ ఎంతో చరిత్ర కలిగిన కొండ అని, ఆ కొండపై శివాలయం కూడా ఉందని, దాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం పులిచింతల ముంపు గ్రామాలైన ఆర్ అండ్ ఆర్ సెంటర్, న్యూ చిట్యాల గ్రామస్తులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. పరిహారం కింద సొమ్ములు ఇప్పటివరకు అందలేదన్నారు. నారా లోకేష్ మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో ముంపు బాధితులకు పరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. దీర్ఘకాలంగా పులిచింతల ముంపు గ్రామాల ప్రజలకు పరిహారం అందకపోవడం దురదృష్టకరం అన్నారు. అధికారంలోకి వచ్చాక సాంకేతిక, న్యాయపరమైన చిక్కులను తొలగించి పులించిల ముంపు గ్రామాల ప్రజలకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు.

నేటి పాదయాత్ర వివరాలు

ఉదయం 7 గంటలకు మాచాయపాలెం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం

7.45 గంటలకు చంద్రాజుపాలెం వద్ద స్థానికులతో సమావేశం

8.15 గంటలకు కందిపాడులో స్థానికులతో సమావేశం

9.45 గంటలకు ఆవులవారిపాలెంలో స్థానికులతో సమావేశం

11.15 గంటలకు దొడ్లేరు శివార్లలో వైసిపి బాధితులతో ముఖాముఖి

మధ్యాహ్నం 12.15 గంటలకు దొడ్లేరు శివార్లలో భోజన విరామం

సాయంత్రం 4 గంటలకు దొడ్లేరు శివారు నుంచి పాదయాత్ర కొనసాగింపు

4.45 గంటలకు దొడ్లేరులో పాదయాత్ర 2400 కిలోమీటర్లకు చేరిక, శిలాఫలకం ఆవిష్కరణ

6.15 గంటలకు అనంతారంలో స్థానికులతో సమావేశం

రాత్రి 8.15 గంటలకు క్రోసూరు శివారు విడిది కేంద్రంలో బస

అంగుళం ఉన్నా తిరిగిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ

175 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆక్రమించారనే విపక్షాల ఆరోపణలపై ఎమ్మెల్యే స్పందించారు. ఈ మేరక స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం విలేకర్లతో మాట్లాడారు. 175 ఎకరాల ముల్బురి ఆగ్రో టెక్ వారి వద్ద ఉందని, ప్రభుత్వ భూమి అంగుళమైన తన ఆక్రమణలో ఉందని నిరూపిస్తే తిరిగి ఇస్తానని చెప్పారు. పంట కాల్వలు ఆక్రమించి జరిగిన నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వినుకొండలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి స్థల పరిశీలన చేసి నాబార్డు అధికారులతో సమీక్షించామని, హాస్పిటల్ నిర్మాణానికి నాబార్డు ముందుకు వచ్చిందని, త్వరలోనే నిర్మాణం జరుగుతుందని చెప్పారు. లోకేష్‌ను తనపై పోటీ చేయాలనడంలో తప్పేముందని అన్నారు.

ద్విచక్ర వాహనాలు చోరీ

ప్రజాశక్తి-తాడేపల్లి : ఉండవల్లిలో రెండు మోటారు బైక్‌లు మంగళవారం రాత్రి చోరీకి గురయ్యాయి. మరో రెండు బైక్‌లు చోరీ చేయడానికి దొంగలు విఫల యత్నం చేశారు. దీంతో ఇంటి యాజమానులు మేల్కొనడంతో దొంగిలించి న రెండు బైక్‌లతో దొంగలు పరారం య్యారు. ఆ మేరకు తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడు మృతి

ప్రజాశక్తి -తెనాలిరూరల్

గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కంచర్లపాలెం కు చెందిన ఏ రామ్మోహన్ (30) రూరల్ గ్రామం గుడివాడలో నాలుగు నెలలుగా హెూటల్ నిర్వహిస్తున్నాడు. అయితే అతడు వచ్చిన సంపాదనంతా తాగుడికే వెచ్చిస్తుం డటంతో ఇంట్లో నిత్యం మందలిస్తుండేవారు. ఈ నేపథ్యంలో రామ్మోహన్ గడ్డి మందు తాగాడు. అతనిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఆసుపత్రి సమాచారం మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళగిరి ఐసిడిఎస్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఫోన్ తోనే ఫోటోలు తీయడం పంపించడం కొన్నిసార్లు సిగ్నల్స్ లేక ఇబ్బందులు పడాల్సిన వస్తుందని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, వై కమలాకర్, యూనియన్ కార్యదర్శి హేమలత తదితరులు పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 32,071
మిర్చి ఎగుమతి	: 31,171
మిర్చి నిల్వ	: 10,699

మిర్చి ధరలు

	రూపాయలలో
334	10,000 - 23,500
నెం.5	14,000 - 18,000
273	10,500 - 19,000
341	11,500 - 22,000
4884	14,000 - 18,000
సూపర్10	18,500 - 18,500
	నాన్ ఎసి
తేజ	9,000 - 24,000
బడిగి	10,000 - 25,000
దేవనూరు డీలక్స్	15,000 - 22,000
తాలుకాయలు	5,000 -14,500
	ఎసి
334	16,000 - 22,000
341	12,000 - 22,000
4884	16,500 - 20,200
ఎసి స్పెషల్ వెరైటీ	
తేజ	13,000 - 23,700
బడిగి	16,000 - 25,000
దేవనూరు డీలక్స్	19,000 - 20,000
తాలుకాయలు	5,500 -13,000

విద్యుత్ కోతలపై సబ్‌స్టేషన్ ముట్టడి - రోడ్డుపై ఆందోళన

ప్రజాశక్తి తెనాలి

విద్యుత్ కోతల పై గ్రామస్తులు ఆందోళన చేశారు. వరుసగా రెండో రోజు కూడా ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కోత విధించడంతో సబ్‌స్టేషన్ ముట్టడించారు. రూరల్ గ్రామం కొలకలూరు లో బుధవారం సాయంత్రం ఐదు గంటలకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. 10 గంటలు వరకూ విద్యుత్ పునరుద్ధరణ లేకపోవడంతో యువకులు పెద్ద ఎత్తున సబ్ స్టేషన్కు చేరుకొని, ఆందోళన చేశారు. నందివెలుగు- గుంటూరు రోడ్డు మార్గంలో సబ్‌స్టేషన్ ఎదురుగా బయటాయించి ఆందోళన చేశారు. మంగళవారం కూడా సాయంత్రం కూడా ఐదు గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లేకపోవడం, వరుసగా రెండో రోజు కూడా అదే పరిస్థితి ఎదురు కావడంతో గ్రామస్తులు తీవ్రంగా ప్రతిఘటించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అప్రకటిత విద్యుత్ కోతలపై అధికారులకు ఫోన్లు చేసిన స్పందించట్లేదని, అధికారుల తీరును పలువురు యువకులు తీవ్రంగా విమర్శించారు. అదే సమయంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంతో వారు ఆందోళన విరమించారు. రూరల్ ఎస్ఐ ప్రసన్నకుమార్ ఘటనా స్థలికి చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడి విరమింపజేశారు.

తెనాలిలో ఆందోళనకారులతో మాట్లాడుతున్న ఎస్సై ప్రసన్నకుమార్

ప్రజాశక్తి - తుళ్లూరు :మంగళవారం రాత్రి 10 గంటలకు విద్యుత్ సరఫరా నిలిచిపోగా బుధవారం రాత్రి 7 గంటలకే కరెంట్ పోయింది. ఇంటి పనులు చక్కదిద్దుకునే వేళ కరెంట్ పోవడం తో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో రాయపూడి లోని వై ఎస్ ఆర్ విద్యుత్ భవన్ ఎదుట స్థానికులు ఆందోళనకు దిగారు. కరెంట్ కోతలు ఎత్తి వేయాలి. .సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.సెల్ ఫోన్‌ల వెలుగులో ఆందోళన కొనసాగింది. రాజధాని అమరావతి ప్రాంతం లోని అనేక గ్రామాల్లో అంధకారం అలముకుంది. ఇదిగో వస్తుంది.. అదిగో వస్తుందంటూ ఎదురుచూసిన జనానికి నిరాశే మిగిలింది.గంటలు గడుస్తున్నా కరెంట్ రాలేదు.కరెంట్ లేక పోవడంతో ఉక్కపోత ఒక వైపు, ఇంకోవైపు దోమల మోతతో ప్రజలు సతమతమయ్యారు.ఏమి చెయ్యాలో అర్థం కాక దోమల నివారణకు రసాయన కారక కడ్డీలు వెలిగించుకోవాల్చి వచ్చింది.కొంత మంది ఇళ్లల్లో ఉండలేక రోడ్ల పై, అరుగులపై కూర్చొని కండువాలతో దోమల్ని తోలుకుంటూ కరెంట్ కోసం ఎదురు చూస్తూ గడిపారు. చివరకు అర్ధ రాత్రి 12 గంటల సమయంలో కరెంట్ రావడంతో బతికి పోయాం రా బాబూ.. అనుకున్నారు.

సిఆర్‌డిఎ కమిషనర్‌కు కొండవీటివాగు పోరాట కమిటీ వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల్లో రైతుల పంట పొలాలను ముంచేస్తున్న కొండవీటి వాగు సమస్యను వెంటనే పరిష్కరించాలని సిఆర్‌డిఓ కమిషనర్ కొండవీటి వాగు పోరాట కమిటీ కన్వీనర్ కళ్లం రాజశేఖరరెడ్డి, కోకన్వీనర్ కె.ఈశ్వరరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు, నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, దాసరి కృష్ణ బుధవారం వినతిపత్రం అందజేశారు. వాగులో తూటుకాడ, గుర్రపుడెక్క, పిచ్చిమొక్కలు మొలిచి చిట్టడవిలా తయారైందని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. వాగు ప్రవాహానికి అడ్డుపడి నీరు ముందుకు పారడంలేదని తెలిపారు. ఎక్కువ కాలం వాగులో నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తుందని చెప్పారు. వాగు పక్కన పొలాలు ముంపుకు గురై రైతులు నష్టపోతున్న తీరున కమిషనర్‌కు వివరించారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకొని రైతులకు, గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు.

విద్యుత్‌షాక్‌తో లైన్‌మెన్‌కు తీవ్రగాయాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

విధి నిర్వహణలో విద్యుత్ శాఖ లైన్మెన్‌కు షాక్ తగిలి తీవ్రంగా గాయపడిన సంఘటన మండల కేంద్రం దుగ్గిరాలలో బుధవారం తెల్లవారు జామున జరిగినది. సేకరించిన వివరాల ప్రకారం స్థానిక అలీనగర్‌కు చెందిన మహమ్మద్ సాదిక్ విద్యుత్ శాఖలో లైన్మెన్ గా పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి కరెంట్ లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ క్రమంలో లైన్ల పరిశీలన నిమిత్తం విద్యుత్ శాఖలోనే పనిచేస్తున్న మరో యువకునితో రైలు పేట లోని ఉత్తరం వైపు పొలాల్లో విద్యుత్ లైన్ల పరిశీలన నిమిత్తం వెళుతుండగా తెగిపడి ఉన్న తీగ అతని తలకు తాకడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతనిని దుగ్గిరాల 108 వాహనంలో తెనాలి ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నదని వైద్యులు తెలిపారు.

డంపింగ్ యార్డు స్థలం మంగళగిరి ప్రజల ఆస్తి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నిడమర్రు రోడ్డు లోని అత్యంత విలువైన మూడు ఎకరాల మున్సిపల్ డంపింగ్ యార్డు స్థలాన్ని దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాళ్లను వదిలే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే ఆళ్ళ రామకష్ణారెడ్డి అన్నారు. డంపింగ్ యార్డ్ స్థలములో చెత్త తొలగించి పార్కు ఏర్పాటు చేసే క్రమంలో జరుగుతున్న పనులను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నిడమర్రు రైల్వే గేట్ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ వల్ల సుమారు 50 సంవత్సరాల నుంచి ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, పార్కు నిర్మాణం కోసం అభివృద్ధి పరచడం జరుగుతుందన్నారు. కొందరు డంపింగ్ యార్డ్ శుభ్రం చేసిన తర్వాత ఈ స్థలం మాది అంటూ హైకోర్టుకు వెళ్లడం అనేది అన్యాయం అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్, తాహసిల్దార్, కలెక్టర్లను ప్రతివాదులుగా చేర్చారన్నారు. గతంలో పనిచేసిన ఉద్యోగులు, రాజకీయ నాయకులు కలిసి ప్రజల ఆస్తిని దొంగ రికార్డులు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలుసుకున్నా మన్నారు. డంపింగ్ యార్డ్ స్థలం మంగళగిరి ప్రజల ఆస్తి అని, ఎంతో సుందరంగా తయారు చేసిన స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదలమన్నారు. గౌరవ న్యాయస్థానంలో పోరాటం చేసి మంగళగిరి ప్రజలకు దక్కేల పనిచేసుకుంటానన్నారు. గతంలోని రికార్డుల పరంగా చూస్తే డంపింగ్ యార్డ్ స్థలం మున్సిపాలిటీగా ఉందన్నారు. డంపింగ్ యార్డ్ స్థలం మంగళగిరి ప్రజల ఆస్తి, మంగళగిరికే చెందాలని ఎమ్మెల్యే ఆర్కే అన్నారు.

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE.
DISPUTE NO 24 OF 2022

Between
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ....Disputent

Versus

Cheeda Rama Rao and others ....Opponents

To
Opp-3) Shaik Kouser Gegum, W/O Basha muslim, Occ- Record Asst and residing at D.No 11-1-2, Ward 25 Old town, Macharla, Guntur District.
Opp-5) Dakoji Sri Rama Rao, S/0 Basava Sankara Rao, hindu Occ- L.F.L Head Master, and residing at D.No 04-15-46/4A, Bharathpet, Rama Buildings, Guntur.

పై నెంబరు దావా యందు నీకు chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననునూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజరు నిమిత్తమై తేదీ16.08.2023నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10.30 నిమి.లకుమీరు స్వయంగా వచ్చి chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకముగా తెలియజేయవలేయను లేని యెడల నీకు పరోక్షంగాతీర్మాణం చేయబడును అని తెలియజేయడమైనది

// Order by //
Deputy Registrar of Chits Ongole.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: BAPATLA
I.A. NO. 114 OF 2022 IN O.S. NO. 169 OF 2011

Between:
1)Dhulipalla Srinivasa Rao Slo. Siva Rama Subba Rao, R/ o Railpet, Bapatla.
2) Jarugulla Naga Jyothsna w/o. Sreenivasa Rao, R/ o JNTU Hyderabad ...Petitioners / Plaintiffs

VERSUS

R1) Dhulipalla. Narayanamma [Died] (1st Defendant).
R2) Dhulipalla,Hari Babu.(2ndDefendant).
R3) Manam Sridhar Babu.
R4) Manam Saritha.
R5) vejendla Sridevi.
R6) Ch. Kavitha
(3 to 6 Respondents are proposed parties) ...Respondents

TO,
R4) Manam Saritha,D/o Late Lakshmi Narayana, R/o H.No.8-22.Pedanandipadu Village and Mandal,Guntur Dt.

పై నెంబరు దావాలో మొదటి ప్రతి వాది అయిన ధూళిపాళ్ళ నారాయణమ్మ గారు ది 23-04-2021న మరణించి యున్నారు. వారి తాలుకు వారసులని పై నెంబరు దావా లో పార్టీలుగా చేర్చమని I.A .No. 114/2022 పిటీషన్ దాఖలు చేసి యున్నారు. పై నెంబరు పిటీషన్ లో రెస్పాండెంట్స్ R4 to R6 నోటీసు నిమిత్తం ది: 18-08-2023 నకు. శ్రీ కోర్టు వారు వాయిదా వేసి యున్నారు. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క అక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మిమ్ములను ExPartee చేసిపరోక్షముగా తీర్మా నించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది:18-08-2.023.

Petitioners తరపు న్యాయవాది
నల్లమోతు సుబ్బారావు అడ్వకేట్, బాపట్ల.

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.P.No:31/2023

సూరిశెట్టి లక్ష్మీ ... పిటీషినర్

ఎదిరి

1) షేక్ మహబూబ్ సుభాని
2) పఠాన్ నాగుల్ మీరా ...రెస్పాండెంట్స్

To
1.SHAIK MAHABOOB SUBHANI, S/O.Bakshi, Muslim, Aged about 39 Years, Gas Company Owner, C/o.Shaik Saida Vali, Advocate, Opp.Balaji Theater, Eluru Village Road, **CHILAKALURIPET –522 616,** Palnadu District .
2.**PATTAN NAGULMEERA,** S/O. Pattan Vali, Muslim aged about 38 Years, Business Man, R/o. D.No:13-62, Gurralachavidi, **CHILAKALURIPET –522616,** Palnadu District.

పై నెంబరు ఐ.పి. దావాలో పిటీషనర్ ఇందలి రెస్పాడెంట్స్‌పై క్రెడిటార్ ఐ.పి దాఖలు చేసి సదరు పిటీషనర్ తనకు రావలసిన బాకీని నెం.1వ ప్రతివాది నుండి రాబట్టుటకు దాఖలు చేసినారు. ఈ క్రెడిటార్ ఐ.పి.లో మీకు ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల శ్రీ కోర్ట్ వారి ఎదుట ది.22-08-2023న ఉదయం 10:30ని.లకు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను, లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని ఇందు మూలంగా మీకు తెలియజేయుటమైనది.

వాయిదా : 22-08-2023

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ప్రచురించటమైనది)

NARASARAOPET
10-08-2023

MELAM SREEKRISHNA,
Advocate,
NARASARAOPET - 522 601,
Cell No:9849254468.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో, నరసరావుపేట
ఐ.పి.నెం. 29/2021

బిట్వీన్:-
చల్లా సాంబ్రాజ్యం @ బత్తుల సాంబ్రాజ్యం ...పిటిషనర్

ఎదిరి

వేముల అంజమ్మ మరియు 9 ఇతరులు ...రెస్పాండెంట్స్

రెస్పాండెంట్స్:-
R3: అన్నపరెడ్డి వెంకటరావు, S/o సుబ్బయ్య, R/o D.No. 29-221/2, చిలకలూరిపేట టౌన్ (Po)
R4: అన్నపరెడ్డి కోటేశ్వరమ్మ, W/o శ్రీనివాసరావు, R/o D.No. 29-221/3, చిలకలూరిపేట టౌన్ (Po)
R6: సందాక అన్నపూర్ణ, S/o సత్యం, R/o D.No. 30-228, చిలకలూరిపేట టౌన్ (Po)
R8: గావిడి రమణమ్మ, W/o గణపతి, R/o D.No. 29-224/1, చిలకలూరిపేట టౌన్ (Po)
R9: మజ్జ తౌటమ్మ, W/o శ్రీను, R/o చిలకలూరిపేట టౌన్

పై రెస్పాండెంట్స్ వారు అందరి నివాసం చిలకలూరిపేట టౌన్, (Post/MD) పలనాడు జిల్లా.

సదరు పై నెంబరు ఐ.పి లో పిటిషనరు, తనను ఇన్సాల్వెంట్‌గా ప్రకటించమని పిటిషన్ వేయగా, ఇందలి రెస్పాండెంట్స్ 3, 4, 6, 8 మరియు 9 వారలకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొననందున, శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం ది.16-08-2023వ తేదీన ఉదయం 10-30 గంటలకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి అనుమతితో

వాయిదా తేది:16-08-2023

పోతుల వెంకటేశ్వరరావు(వెంకట్),
చిలకలూరిపేట,
చంద్ర రాజేశ్వరరావు,
అడ్వకేట్స్,
నరసరావుపేట.

మెగాచెక్కును అందిస్తున్న కలెక్టర్, జెడ్‌పి చైర్‌పర్సన్

వైఎస్ఆర్ కళ్యాణబస్తు, షాది తోఫా పథకం కింద

526 జంటలకు లబ్ధి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వైఎస్ఆర్ కల్యాణమస్తు, షాది తోఫా కింద పల్నాడు జిల్లాలో 526 జంటలకు రూ.4 కోట్ల 46 లక్షల 70 వేలు లబ్ధి చేకూరినట్లు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. ఈ పథకం కింద 2023 ఏప్రిల్ - జూన్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న వారికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రోత్సాహాల జమను తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుండి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పల్నాడు కలెక్టరేట్ నుండి కలెక్టర్‌తోపాటు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీక్రిస్టినా పాల్గొని లబ్ధిదార్లకు మెగా చెక్కును అందించారు.

గద్దర్‌కు నివాళులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రజా యుద్ధ నౌక గద్దర్ సంతాప సభను నరసరావుపేటలోని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.రమేష్ కుమార్ పలువురు పూలమాలలేసి మాట్లాడారు. నాయకులు పి.సతీష్ కుమార్, హరి, రాజు, లక్ష్మీ, శ్రీనివాసరావు, అమ్మా జిలాని పాల్గొన్నారు.

2 పంచాయతీల్లో 3 వార్డులకు ఉప ఎన్నికలు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని బొమ్మరాజుపల్లి, ఉప్పరపాలెం పంచాయతీల్లో చనిపోయిన వార్డు సభ్యుల స్థానంలో ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఏవి రంగనాయకులు మంగళవారం తెలిపారు. బొమ్మరాజుపల్లి పంచాయతీలో ఒకటి, ఏడు వార్డులకు, ఉప్పరపాలెం పంచాయతీలో 8వ వార్డుకు ఉప ఎన్నికలు ఉంటాయన్నారు. 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరణ,11న పరిశీలన, 12న తిరస్కరించిన నామినేషన్లపై ఆర్డీవోకు అప్పీల్, 14న నామినేషన్ల ఉపసంహరణ అదే రోజు సాయంత్రం తుది జాబితా ప్రకటన ఉంటుందని వివరించారు. 19వ తేదీన పోలింగ్, మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు, విజేతల ప్రకటన ఉంటాయని చెప్పారు.

తరగతుల నిర్మాణాలకు పరిశీలన

ప్రజాశక్తి - పెదకూరపాడు

అదనపు తరగతి గదుల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ధనలక్ష్మి కోరారు. మండలంలోని 75 త్యాళ్లూరు జెడ్‌పి పాఠశాలను బుధవారం ఆమె పరిశీలించారు. ఎంఇఒ-2 సత్యనారాయణ, హెచ్‌ఎం ఎ.శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మున్నీ, పీసి చైర్మన్ జీ.శ్రీనివాసరెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గోపి, వెల్ఫేర్ అసిస్టెంట్ అమర్నాథ్, సిఆర్‌పి శివ, మహిళా పోలీస్ శిల్ప, ఎఎన్ఎం గ్రేసమ్మ పాల్గొన్నారు.

నరసరావుపేటలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న వివిధ సంఘాల నాయకులు

ముప్పాళ్ల ప్రదర్శనలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కుల వివక్ష, అంటరానితనం, మతోన్మాదాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో పోరాటానికి సన్నద్ధం కావాలని దళిత, గిరిజన, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని గడియారం స్తంభం సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత, గిరిజన, ప్రజా సంఘాలు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. తొలుత కుల ఉన్మాదం దిష్టి బొమ్మను దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినా నేటికీ దళితుల మీద కులవివక్షత, అంటరానితనం, దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలో మనువాద ఆర్ఎస్ఎస్ నాయకత్వంలోని బిజెపి మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితుల మీద దాడులు, మతోన్మాద చర్యలు తీవ్రంగా పెరిగాయని విమర్శించారు. వీటిని ప్రజలంతా ఐక్యంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని, అందుఉ ప్రజాస్వామిక వాదులు, మేధావులు సన్నద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, నాయకులు ఎం.విల్సన్, ఎం.ఆంజనేయులు, ఎం.సాగర్, జె.రాజ్‌కుమార్, మాల మహానాడు జిల్లా నాయకులు జి.జాన్‌పాల్, సిఐటియు నాయకులు పి.వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిరంకుశ, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మండల కేంద్రమైన ముప్పాళ్లలో సేవ్ ఇండియా - సేవ్ అగ్రికల్చర్ కార్యక్రమాన్ని చేపట్టారు. అఖిలభారత రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల నుండి పన్నుల రూపంలో దోచుకోని కార్పొరేట్లకు దోచిపెడుతోందని, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతోందని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను లేబర్ కోడ్లుగా మార్పు చేసి హక్కులను హరిస్తోందన్నారు. పంటలకు మద్దతు ధరల చట్టం తేవాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు టి.అమరలింగేశ్వరరావు, జి.జాలయ్య, ఐ.వెంకటరెడ్డి, పి.సైదాఖాన్, నరసింహారావు, టి.వెంకటేశ్వర్లు, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రిలో రక్త పరీక్ష పరికరాలు ప్రారంభం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

స్థానిక ఏరియా వైద్యశాలలో రోగులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. స్థానిక ఏరియా వైద్యశాలలో ఈఎస్సార్ ఎలైజెర్ రక్తపరీక్ష యంత్ర పరికరాలను ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఆసుపత్రికి వచ్చే రోగులు రక్తపరీక్షలు కోసం బయట వున్న లాబ్స్‌ను ఆశ్రయించడంతో ఆర్థిక భారంతో బాధపడేదని, తమ ప్రభుత్వ హయాంలో రోగులకు ఆ ఇబ్బంది లేకుండా అన్ని వసతులతో పాటు అన్ని విభాగాలకు వైద్యులను నియమించామని చెప్పారు. ఇప్పటికే ఆసుపత్రిలో 56 రకాల రక్తపరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. రోగుల కోసం క్యాంటీన్, ఆస్పత్రి వెలుబల షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి వాటి నుండి వచ్చే ఆదాయం ఆసుపత్రి అభివృద్ధికి ఉపయోగించేలా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు.

పత్తిలో రసంపీల్చే పురుగులు

గుర్తించిన జిల్లా వ్యవసాయాధికారి - నివారణకు సూచనలు

ప్రజాశక్తి - అచ్చంపేట

రసం పీల్చే పురుగులు గమనించి నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి రైతులకు సూచించారు. మండలంలోని కోనూరులో పత్తి పొలాలను బుధవారం సందర్శించి, రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పత్తిపైరులో రసం పీల్చు పురుగులైన తామర పురుగు, పేనుబంక, తెల్ల దోమ, పచ్చదోమల ఉధృతికి అవకాశం ఉందని చెప్పారు. తమ పరిశీలనలో రసం పీల్చే పురుగులను గమనించామన్నారు. ఈ పురుగులు ఆకుల నుండి రసం పీల్చడం వలన ఆకులు వెనకకు ముడుచుకుని పోవడం, ఎండిపోవడం వంటి లక్షణాలు పైరులో కనిపిస్తాయని తెలిఊఆర. నివారణ కోసం మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీ లీటర్లు , అసిఫేట్ 2 గ్రాములు లేదా అసెటమిప్రిడ్ 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అనంతరం ప్రభుత్వం నూరుశాతం రాయితీపై పంపిణీ చేసిన పొలం గట్లపై కంది సాగును పరిశీలించారు. గట్లపై కంది సాగు చేయాలని, విత్తనాల కోసం స్థానిక రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు వి.హనుమంతరావు, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు షరీఫ్, రైతులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటండి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి కోరారు. మన ఊరు - మన దేశం కార్యక్రమంలో భాగంగా నేల తల్లికి వందనం వీరుల త్యాగాలకు వందనం అనే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా కోనూరులో 75 మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని ఏడు గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎంపిడిఒ శివ సుబ్రహ్మణ్యం నాగశ్రీనివాస్, వెంకటస్వామి పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు మొక్కను అందజేస్తున్న ఎజిఎం లక్ష్మణరెడ్డి

ర్యాలీలో నారాయణ పాఠశాల విద్యార్థులు

మొక్కలు నాటడంపై నారాయణ విద్యార్థుల భారీ ర్యాలీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎజిఎం లక్షణరెడ్డి అన్నారు. చెట్లను పెంచడం వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట రామిరెడ్డిపేటలో గల నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు బుధవారం ప్లకార్డులతో మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహన్‌రావుకు లక్ష్మణరెడ్డి మొక్కను అందజేశారు. జోనల్ కో-ఆర్డినేటర్ గౌస్యా బేగం, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ ప్రకాష్, ఏవో తిరుపతిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో 446 మందికి కళ్యాణమస్తు

ప్రజాశక్తి-గుంటూరు

పేద కుటుంబాలలో వున్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగుల వధువులకు, రిజిష్టర్ చేసుకున్న బిల్డింగ్, ఇతర నిర్మాణ కార్మికులకు, ముస్లీం మైనారిటీ వధువుల వివాహములకు ఆర్థిక సహాయం అందించడానికి వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా పథకాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి జగన్ మోహన్‌రెడ్డి మూడవ విడత వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా ప్రారంభించిన కార్యక్రమాన్ని గుంటూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, శాసన మండలి చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాలి గిరిధరరావు, కిలారి వెంకట రోశయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడవ విడత వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా కార్యక్రమం ద్వారా జిల్లాలోని 446 మందికి 4 కోట్ల 6 లక్షల 25వేల రూపాయల మెగా చెక్కును లబ్ధిదారులకు అందించడం జరిగింది. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు యం.పురుషోత్తం, ముంతాజ్ పఠాన్, బత్తుల దేవానంద్, గనిక ఝాన్సీ, సజీలా, నిమ్మకాయల రాజనారాయణ, చిన్నపరెడ్డి, అబిదాబేగం, కత్తెర సురేష్‌కుమార్, డీఆర్డీఏ, మెప్మా పీడీలు హరిహరనాథ్, వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.


మెగా చెక్కును లబ్దిదారులకు అందచేస్తున్న కలెక్టర్, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు

దుగ్గిరాలలో

తెనాలిలో

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో బిజెపిని గద్దె దింపాలి

కనీస మద్దతు ధర చట్టం చేయాలి

- డిఆర్ఓ ద్వారా రాష్ట్రపతికి అఖిలపక్ష రైతు సంఘాల వినతి

ప్రజాశక్తి-గుంటూరు

బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో కీలకమైన క్విట్ ఇండియా డేని పురస్కరించుకొని సంయుక్త కిసాన్ మోర్చా దేశ వ్యాప్త పిలుపు మేరకు అఖిలపక్ష రైతు సంఘాల జిల్లా నాయకులు రాష్ట్రపతికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిఆర్ఓ కె.చంద్రశేఖర్‌రావుకు అందచేశారు. గ్యారెంటీ ప్రొక్యూర్‌మెంట్ విధానంతో అన్ని పంటలకూ ఎంఎస్‌పి 50 శాతం ఉండేలా చట్టం రూపొందించాలని, రైతులకు సమగ్ర రుణవిముక్తి పథకాన్ని ప్రకటించాలని, విద్యుత్తు సవరణ బిల్లు-2022ను ఉపసంహరించుకోవాలని, ప్రీపెయిడ్ మీటర్లు బిగించే చర్యలు మానుకోవాలని, లక్కింపూర్ కేర్‌లో రైతుల ఊచ కోతకు ప్రధాన కారకుడైన కేంద్ర హోం సహాయ మంత్రి అజయ్ మిశ్రాను బర్తరఫ్ చేసి, విచారణ చేయాలని, లక్కింపూర్ కేర్‌లో ఖైదు చేయబడిన రైతులపై నమోదైన నకిలీ కేసులను ఉపసంహరించుకోవాలని, చారిత్రాత్మక కిసాన్ పోరాటంలో రైతులపై మోపిన అన్ని కేసులూ ఉపసంహరించుకోవాలని, ఈ పోరాటంలో అమరులైన రైతులందరి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని తదితర డిమాండ్లను ఈ వినతిపత్రంలో పొందుపరిచారు. ఎఐకెయస్ జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.శివాజీ, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వి. నరసింహారావు, కిసాన్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కె. శ్రీధర్‌రావు, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, రైతు స్వరాజ్య వేదిక సంఘం జిల్లా నాయకులు వి.దుర్గాప్రసాద్ ,వేముల విజయ్, కె.రాజు కలిసి వినతిపత్రం అందజేసిన బృందంలో ఉన్నారు.

ప్రజాశక్తి తెనాలి :కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిలభారత రైతు, కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం పట్టణంలో 'క్విట్ కొర్పోరేట్ - సేవ్ అగ్రికల్చర్' అంటూ నిరసన ప్రదర్శన చేశారు. కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో సిఐటియు జిల్లా నాయకులు బాబు ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ సర్కార్ కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. కార్మికులు ఎంతో కష్టపడి సాధించుకున్న కార్మిక చట్టాలను లేబర్ కోడ్లుగా మార్చి నిర్వీర్యం చేసిందని, దాన్ని తిట్టుకొట్టాలన్నారు . ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబి రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చట్టం చేయాలని, కేంద్రం తెచ్చిన 2020 విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు మాట్లాడుతూ 1942లో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తి తో క్విట్ కార్పొరేట్ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్ వలి, మంగళగిరి వెంకటేశ్వర్లు, ఎం సాంబశివరావు, వి ఆదినారాయణ, ఎం పద్మ, పి వెంకటేష్, కె.వెంకటరమణ, కె స్వాములు, బి అమరలింగేశ్వర రావు, డి పుల్లయ్య పాల్గొన్నారు.

దుగ్గిరాల :ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి, వ్యవసాయ కార్మిక సంఘాలు, వివిధ ప్రజా సంఘాలు వామపక్షపార్టీల ఆధ్వర్యంలో "క్విట్ కార్పొరేట్ దోపిడీదారులు-క్విట్ మోడి-క్విట్ కార్పొరేట్ అగ్రికల్చర్" అనే డిమాండ్లతో మండల కార్యాలయంలో మెమోరాండం ఇచ్చారు. కార్యక్రమంలో వ్యకాస గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, అధ్యక్షులు జెట్టిఓ బాలరాజు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు మన్నవ నాగమల్లేశ్వరరావు, నాయకులు యార్లగడ్డ శివయ్య, బలుసుపాటి ఏలేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో బిజెపిని గద్దె దింపాలని కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సలీం అన్నారు. బుధవారం మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో క్విట్ ఇండియా ఉద్యమం వేడుకలు జరిగాయి. బిజెపి దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి చూస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ హనుమంతరావు, కే రాధిక, జి అర్జున్ రావు, జి సాంబశివరావు, ఈ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ వైద్యులు రవీంద్రబాబు కన్నుమూత

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కొత్త రవీంద్రబాబు (84) మంగళ వారం రాత్రి మతి చెందారు. కొద్దిరోజులుగా ఆయన అస్వస్థతకు గుర య్యారు. సీనియర్ శస్త్ర చికిత్స నిపుణులుగా ఆయన ప్రసిద్ధి చెందారు. స్థానిక కొత్తపేటలోని అష్టలక్ష్మి గుడి ఎదురు రోడ్డులో దేవి నర్సింగ్ హోమ్ ఏర్పాటు చేసిన ఆయన సుదీర్ఘకాలం పేద మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు ఆయన సుపరిచిత వైద్యులు. ఆయన మృతికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెనాలి శాఖ సంతాపం ప్రకటించింది. అలాగే మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు రవీంద్ర బాబు మతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రాజధాని కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలి

సిఆర్‌డిఎ కమిషనర్‌కు సిఐటియు వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని అమరావతిలోని పారిశుధ్య కార్మికులకు 2021 వ సంవత్సరం నుండి పెండింగ్ ఉన్న 18 నెలల పి,ఎఫ్, మూడు నెలల జీతాలు తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సి ఐటియు నేతలు సి హెచ్ బాబురావు, ఎం రవి, ఎం భాగ్యరాజు కోరారు. ఈ మేరకు బుధవారం విజయవాడ సి ఆర్ డి ఎ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ కట్టా సింహాచలంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ రాజధాని అమరావతి పారిశుధ్య కార్మికులకు నాలుగో నెల గడుస్తున్నా ఇప్పటివరకు వేతనాలు చెల్లించకపోతే కార్మికుల కుటుంబాలు ఏ విధంగా గడుస్తాయని ప్రశ్నించారు. కార్మికులకు జీతాలు పెండింగ్ పెట్టకుండా ప్రతి నెలా సక్రమంగా అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అసెంబ్లీ, హైకోర్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టులలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ ఉన్న పీఎఫ్ వారి ఖాతాలలో జమ చేయాలని, వెంటనే వారికి ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని బాబురావు కోరారు. అసెంబ్లీలో టెక్నికల్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి మూడు నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని అవి కూడా వెంటనే చెల్లించాలని అన్నారు. వినతి పత్రం పరిశీలించిన అడిషనల్ కమిషనర్ పారిశుధ్య కార్మికుల ఖాతా లో వెంటనే రెండు నెలల జీతాలను జమచేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఫిఎఫ్ ఇతర అంశాలను పరిశీలిస్తామన్నారు.

విజయవాడలో సిఆర్‌డిఎ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న సిహెచ్ బాబురావు తదదితరులు

మంగళగిరి బస్టాండ్‌లో మదర్ బ్రెస్ట్ ఫీడింగ్ ప్రాంగణం ఏర్పాటు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బస్ స్టేషన్‌లో శిశు స్థన్యపాన ప్రాంగణం (మదర్ బ్రెస్ట్ ఫీడింగ్ కియోస్క్) ఏర్పాటు చేశారు. ఈ ప్రాంగణాన్ని ముఖ్యఅతిథి రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ శంకర్ రెడ్డి బుసిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు రేవంత్ అందె అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ మంగళగిరి రోటరీ క్లబ్ వారు అత్యంత విలువైన చక్కటి ప్రాజెక్టును చేపట్టారని ప్రశంసించారు. ఐక్యరాజ్య సమితి సహా బిడ్డకు తల్లిపాలు అంత సురక్షితమైనది మరొకటి లేదని చెబుతోందని తెలిపారు. మంగళగిరి రోటరీ క్లబ్ గతంలో ఎయిమ్స్ లోనూ ఇలాంటివి ఏర్పాటు చేశారని, ఇప్పుడు మరింత ప్రయోజనకరంగా బస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసి తల్లిపాల విశిష్టతను తెలియజేసేలా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ అన్నె రత్నప్రభాకర్ మాట్లాడుతూ మంగళగిరి రోటరీ క్లబ్ ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టు మంగళగిరికి మణిహారమన్నారు. పెద్ద పెద్ద ఊళ్లలో కూడా ఇటువంటి సౌకర్యాలు లేవన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అందే రేవంత్, మంగళగిరి ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్ సీహెచ్.వి.ఎన్. శర్మ, రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 తల్లి, పిల్లల ఆరోగ్యం డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ డాక్టర్ పద్మజ కొండబోలు, అసిస్టెంట్ గవర్నర్ యలమంచిలి వేణుగోపాల్, రోటరీ ట్రైనర్ అనిల్ చక్రవర్తి ఇసునూరి, కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు, కోశాధికారి నూతలపాటి వెంకటేశ్వరరావు, సర్వీసు ప్రాజెక్ట్స్ డైరెక్టర్ మురళీ మోహన్ అందె, ప్రాజెక్టు చైర్మన్ నిరంజన్ గుప్తా పారేపల్లి ప్రసంగించారు.

హకీంజానీ, నాగేశ్వరరావుకు భాషా పురస్కారాలు

ప్రజాశక్తి-గుంటూరు :గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషావ్యాప్తికి విశేష కషి చేసిన వారికి ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం తెలుగు భాషా పురస్కారాలను ప్రకటించింది. వేలాది వ్యాసాల ద్వారా తెలుగు భాషా సంస్కతిని విస్తరింప చేస్తున్న తెనాలికి చెందిన షేక్ అబ్దుల్ హకిమ్ జానీకి, అదే విధంగా బాలల్లో ఆసక్తికరంగా, ఆలోచల్లల్ని పెంచేవిధంగా బాలసాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్న చెన్నైకి చెందిన ప్రముఖ బాలసాహితివేత్త బెల్లంకొండ నాగేశ్వరరావును ఈఏటి తెలుగు భాషాపురస్కారాలకు రచయితల సంఘం కమిటీ ఎంపిక చేసింది. ఈ నేల 29న జరిగే ప్రత్యేక సభలో వీరిని ప్రముఖుల సమక్షంలో నగదు, సన్మానపత్రం శాలువాతో రచయితల సంఘం సత్కరించునున్నది.

హకీం జానీకి పలువురు అభినందన

ప్రజాశక్తి - తెనాలి :పట్టణానికి చెందిన ప్రముఖ బాలసాహితీ వేత్త, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ షేక్ అబ్దుల్ హకీం జాని గిడుగు జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం హకీం జానిని ఈ పురస్కారానికి ఎంపిక చేశారని బుధవారం లేఖ ద్వారా సమాచారం ఇచ్చినట్లు హకీం జాని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.

ఆళ్లకు పింగళి వెంకయ్య స్మారక పురస్కారం

ప్రజాశక్తి - తెనాలి

జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా సాహితీ చైతన్య కిరణాలు వాట్సప్ సమూహం నిర్వహించిన జాతీయ స్థాయి వచన కవితల పోటీలలో పట్టణానికి చెందిన చెందిన కవి, రచయిత, వృత్తి రీత్యా గుంటూరు-2 డిపోలో కండక్టర్ అయిన ఆళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రచించిన 'జెండా రూపశిల్పి పింగళి' అనే కవితకు పింగళి స్మారక సాహితి పురస్కారాన్ని ఆన్లైన్ ద్వారా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బోగిల ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి.ఆర్.యస్.యస్.యన్ మూర్తి అందించినట్లు ఆళ్ల తెలిపారు. సంస్థ పంపిన ధ్రువీకరణ పత్రాన్ని బుధవారం అందుకున్న ఆళ్లను పలువురు సాహితీ ప్రియులు అభినందించారు.

అధికారులతో సమీక్షిస్తున్న జెసి శ్యాంప్రసాద్

ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలి : జెసి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించేందుకు జిల్లా అధికారులంతా కృషి చేయాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ అసైన్మెంట్ పరిధిలో ఉన్న వ్యవసాయ భూములు సేకరణ, లంక భూములు వివరాలు సేకరణ అర్హులకు పంపిణీ అంశంపై చర్చించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం, ఓటీసీ, ఓటీఎస్, రీసర్వే, ఎఫ్ఒఎల్ఆర్, ఎఫ్ లైన్ పిటిషన్లు, మ్యూటేషన్స్, తప్పులు సరిచేయడం, నీటితీరువా వసూలు, ఓఎల్‌సిఎంఎస్, ఇనాం భూముల అంశాలు, ఎన్నికల సర్వే, ఈ-ఆఫీస్ తదితర అంశాలపై మండలాల వారీగా చర్చించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, ఇతర శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని అందిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

గర్భిణులకు మాగులూరి ఫౌండేషన్ పౌష్టికాహారం

ప్రజాశక్తి - పెదకూరపాడు

గర్భిణులకు మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని బుధవారం పంపిణీ చేశారు. పెదకూరపాడులోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ చైతన్య ద్వారా వీటిని అందించగా కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు ఎం.కృష్ణారావు, కిరణ్, నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాన్ని సందర్శించిన రైల్వే అధికారులు

ప్రజాశక్తి - అమరావతి

స్థానిక అమరేశ్వర ఆలయాన్ని దక్షిణ మధ్య రైల్వే శాఖ ఉన్నతాధికారులు వెంకటరెడ్డి, వశాంక బుధవారం సందర్శించారు. ఆలయ ఈవో వేమూరి గోపి వారికి స్వాగత పలికారు.

లింగాపురంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - అమరావతి : మండల పరిధిలో లింగాపురంలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు గంటా గోపి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. గోపి మాట్లాడుతూ రాహుల్ గాంధీ స్ఫూర్తితో నేటితరం రాజకీయాల్లోకి వచ్చి పేదలకు ప్రజాసేవ చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఉదయ శంకర్, నరేంద్ర, గోపి, గోవిందు, మనోజ్, తిరుపతిరావు పాల్గొన్నారు.

నిరూపిస్తే రాజకీయాల నుండి విరమిస్తా

లోకేష్, యరపతినేని శ్రీనివాసరావు విమర్శలపై కాసు మహేష్‌రెడ్డి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

సారా విక్రయాల ద్వారా వచ్చిన సంపాదనతో కట్టుకున్న ఇంట్లో ఉంటూ మరోవైపు వైసిపి ఎమ్మెల్యేలపై యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఆరోపణలు సరికాదని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. గురజాలలో టిడిపి-వైసిపి హయాంలలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని, చర్చకు వస్తారా? అని లోకేష్, యరపతినేని శ్రీనివాసరావుకు సవాలు విసిరారు. ఈ మేరకు నరసరావుపేటలోని తన నివాసంలో బుధవారం మహేష్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచాక సారా విక్రయాల ద్వారా వచ్చిన డబ్బుతోనే జూబ్లీ హిల్స్‌లో స్థలం కొని ఇల్లు కట్టించిన నివాసం ఉంటున్నారన్నారని ప్రజాయుద్ధనౌకగా పిలిచే గద్దర్ పలు సందర్భాల్లో తన పాటల ద్వారా ప్రజలకు చెప్పారని గుర్తుచేశారు. టిడిపి హయాంలో గురజాల నియోజకవర్గంలో రూ.2,265 కోట్లతో అభివృద్ధి చేశామని, అందులో రూ.2,020 కోట్లు సీసీ రోడ్లకు ఖర్చు చేశామన్న మాటకు లోకేష్ కట్టుబడి ఉంటారా అని ప్రశ్నించారు. 2014-19 మధ్య రూ.2 వేల కోట్లతో సీసీ రోడ్లు వేసినట్టు రుజువు చేస్తే తాను రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానన్నారు. లోకేష్ ఓడిపోతే క్షమాపణ చెబితే చాలని, లోకేష్ మాట్లాడుతుండగా పక్క నుంచి యరపతినేని తనను గజదొంగ అని పిలవాలని సలహా ఇచ్చినా లోకేష్ ఆ ప్రయత్నం చేయలేకపోయారని, యరపతినేని పెద్ద గజదొంగ కాబట్టే ఆ మాట లోకేష్ అనలేకపోయారని అన్నారు.

లోకేష్ పాదయాత్ర అబద్ధాలయాత్ర

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర అబద్ధాల యాత్ర అని పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త చిన్నసుబ్బారావు విమర్శించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పిడుగురాళ్లలో సున్నం వ్యాపారులపై అక్రమంగా రైడింగులు చేయించి ఇబ్బందులు పెట్టిన యరపతినేని ఇప్పుడు మాపై విమర్శలు చేస్తుంటే గురిగింజ చందంగా ఉందని అన్నారు. ఆర్యవైశ్యుల ఆస్తులు ఎవరు కాజేశారు ప్రజలకు తెలుసునన్నారు. 2024లో కాసు ఓడిపోతే నియోజకవర్గం వదిలి వెళ్లిపోయి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుంటాడని మాట్లాడిన యరపతినేని గతంలో మంచికల్లు నుండి గురజాలకు పారిపోయి వచ్చింది ఎవరని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఎన్నికల ముందు కాసు మహేష్‌రెడ్డి 15 అంశాలతో మేనిఫెస్టో ఇచ్చారని, అందులో 12 పూర్తి చేయగా మరో 3 త్వరలో పూర్తి చేస్తారని అన్నారు. వాలంటీర్ వ్యవస్థపై విమర్శలు చేసిన నారా లోకేష్ జన్మభూమి కమిటీలతో ప్రజల రక్తం తాగలేదా? అని అన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కె.ముక్కంటి, జయాలుద్దీన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కె.వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఎమ్‌డి గఫార్, వైసిపి పట్టణ అధ్యక్షులు సిహెచ్ రామారావు కౌన్సిలర్లు కె.వాసుదేవరెడ్డి, కె.శ్రీను, జె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మా విమర్శలకు కట్టుబడే ఉన్నాం

అనవసర విమర్శలు చేస్తే ఊరుకోం : యరపతినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై అనవసర విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం అనుపాలెం వద్ద నారా లోకేష్ క్యాంప్ సైట్ వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్రకు వచ్చిన స్పందన చూసి ఓర్వలేక కాసు మహేష్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారని, మహేష్ రెడ్డి అక్రమార్జనపై లోకేష్ చేసిన ఆరోపణలకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. గత నాలుగేళ్లలో అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి గురజాల, మాచర్ల పక్కనే ఉన్నాయని రోజు ఒక లారీ మద్యాన్ని ఆంధ్రలోకి తెచ్చి అక్రమంగా అమ్మకాలు జరిపి రోజుకు రూ.కోటి సంపాదిస్తున్నారని విమమర్శించారు. సారా డబ్బుతో ఇల్లు కట్టారంటూ చంద్రబాబపై మహేష్‌రెడ్డి ఆరోపణలు చేశారని, అయితే టిడిపి, కాంగ్రెస్ అధికారంలో ఉండగా బ్రాండెడ్ మద్యమే అమ్మారు గాని ఐదు రూపాయల విషపు నీరు అమ్మలేదని దుయ్యబట్టారు. సిఎం జగన్ అవినీతి సొమ్ముతో తాడేపల్లిలో ఇల్లు కట్టారని ఎద్దేవా చేశారు. వైసిపి కార్యకర్తలు చనిపోతే కనీసం పట్టించుకోరని అదే టిడిపిలో కార్యకర్తలు చనిపోతే ట్రస్టు ద్వారా వారి పిల్లలకు మంచి భవిష్యత్తును అందజేస్తున్నామని చెప్పారు. గురజాల నియోజకవర్గంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మరుగుదొడ్ల సొమ్ముతో రూ.50 కోట్లు ఖర్చుపెట్టి ఇల్లు కట్టినట్లు తనపై మహేష్‌రెడ్డి ఆరోపణలు చేశారని, తాను 2014 వరకు అద్దె ఇంట్లో ఉన్నానని అన్నారు. తన వద్ద కాసులు లేవని పదేపదే చెప్పే మహేష్‌రెడ్డికి నరసరావుపేటలో కాంప్లెక్స్ ఎలా కడుతున్నారని, హైదరాబాద్ గచ్చిబౌలిలో కోట్ల విలువ చేసే షాపింగ్ కాంప్లెక్స్ ఎలా కడుతున్నారని ప్రశ్నించారు.

20 శాతం పనులనూ పూర్తి చేయలేదు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

నారా లోకేష్‌ను, గురజాల నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన యరపతినేని శ్రీనివాసరావును విమర్శించే స్థాయి వైసిపికి లేదని టిడిపి పట్టణ అధ్యక్షులు గోంట్ల శ్రీనివాసరావు అన్నారు బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఫ్యాక్షన్‌ను రూపుమాపి గ్రామాలను రూ.కోట్లతో యరపతినేని శ్రీనివాసరావు అభివృద్ధి చేశారని అన్నారు. మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అమీర్ అలీ మాట్లాడుతూ వైసిపిలో మైనార్టీలకు సరైన స్థానం లేదని మొక్కుబడిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇచ్చి మైనార్టీలపై దాడులు చేస్తున్నారని విమర్శించారు టిడిపి ప్రభుత్వంలో గురజాల నియోజకవర్గంలో యరపతినేని శ్రీనివాసరావు మైనార్టీల కోసం మదర్సాలు నిర్మించాలని 47 మందికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున సహాయం అందించాలని, షాదీఖానాలు నిర్మించారని అన్నారు. కాసు మహేష్ రెడ్డి ఎమ్మెల్యేగా వచ్చిన తర్వాత మైనార్టీల కోసం ఏమీ చేయలేదన్నారు. కనీసం యరపతినేని శ్రీనివాసరావు 80 శాతం పూర్తిచేసిన షాదీఖానాలు పూర్తి చేయలేకపోయారని ఎద్దేవ చేశారు.

రాజకీయాలకు తావులేకుండా ఓటు హక్కు

పార్టీల ప్రతినిధులతో పల్నాడు కలెక్టర్ ఎల్.శివశంకర్ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రాజకీయ అంశాలకు తావు లేకుండా అర్హులందరికీ ఓటు హక్కు పొందేలా సహకరించాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో బుధవారం కలెక్టర్ సమావేశమయ్యారు. సంక్షిప్త ఓటర్ల జాబితా తయారీ కోసం సర్వే తీరుపై పలువురు అడిగారు. సర్వేలో ఏ సమస్యలున్నా వెంటనే బూత్ లెవల్ స్థాయి అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ చెప్పారు. అనుమానాలుంటే నేరుగా బూత్ లెవెల్ అధికారుల వద్ద కానీ, మండల స్థాయి, నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారులు, జిల్లా ఎన్నికల నిర్వహణ అధికారినైన తనకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, కలెక్టరేట్ ఏవో అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

100 శాతం రాయితీపై విత్తనాలు

ప్రకృతి వ్యవసాయ చేసే ఎస్సీ రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విత్తనాల కిట్లను కలెక్టర్ పంపిణీ చేశారు. స్థానిక ప్రకాష్ నగర్‌లోని భువనచంద్ర టౌన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టి.ప్రేమకుమారి, ప్రకృతి వ్యవసాయ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమల కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బెన్ని, డిఆర్‌డిఎ పీడీ బాలునాయక్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కె.ఎజ్రా జోసెఫ్ రైతులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - పెదకూరపాడు

నులిపురుగుల నివారణపై మండలంలోని తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. డాక్టర్లు ప్రియాంక, వెలుగొండరెడ్డి మాట్లాడారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. గురువారం 2-19 ఏళ్ల వారికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు, మహిళా పోలీసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో డివైఇఒ తనిఖీ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

విద్యార్థులతో మాట్లాడుతున్న ఉపవిద్యాధికారి కె.వేణుగోపాలరావు

మండలంలోని మురికిపూడిలోని కందిమళ్ల శారదాంబ జెడ్‌పి పాఠశాలను నరసరావుపేట ఉపవిద్యాధికారి కె.వేణుగోపాలరావు బుధవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం, జెవికె కిట్లు, పుస్తకాలు, సిలబస్ బోధన తదితరాలపై 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. నాడు నేడు పనుల పురోగతిపై తనిఖీ చేశారు. విద్యార్థులంతా క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని పిఇటిలకు సూచించారు. అనంరం హెచ్ఎం డి.అరుణ, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని సూచించారు.

అత్యాచార ఘటనలో ఇద్దరికి 20 ఏళ్ల ఖైదు

పోలీసు అధికారులకు ఎస్‌పి వకుల్‌జిందాల్ అభినందనలు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

రేపల్లేలో 2022 ఏప్రిల్‌లో జరిగిన గర్భిణీపై సామూహిక అత్యాచారం ఘటనలో నిందితులకు 20 ఏళ్ల జైలు శిక్ష విధించడంలో పోలీసుఅధికారుల కృషి అభినందనీయమని బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర డి.జి.పి ఆదేశాలతో ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టిసారించి వేగంగా దర్యాప్తుచేసి అత్యాచార ఘటన జరిగిన15 రోజులలోనే ఛార్జిషీటు దాఖలు చేశామన్నారు. నిందితులు పాలుబొయిన విజయకృష్ణ, పాలుచురి నిఖిల్ లకు 20 సంవత్సరాలు జీవిత ఖైదు జైలు శిక్ష విధిస్తున్నట్లు 4వ అడిషనల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి ఆర్.శరత్ బాబు తీర్పు చెప్పారన్నారు. నిందితులు శిక్షింపబడుటంలో సమర్ధవంతంగా విధులు నిర్వహించి పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు. గత ఏడాది ఏప్రిల్ 30 న అర్ధరాత్రి రేపల్లె రైల్వే స్టేషన్ లో గర్భవతి అయిన మహిళ పై జరిగిన గ్యాంగ్ రేప్ కేసు ట్రయల్‌ను స్వయంగా పర్యవేక్షించారు. ప్రకాశం జిల్లా యర్రగొండ పాలెం మండలంకు చెందిన గర్భవతి అయిన బాధిత మహిళ తన భర్త, పిల్లలతో కలసి కూలి పనుల నిమిత్తము, కృష్ణా జిల్లా నాగాయలంక వెళ్ళుటకు 2022 ఏప్రిల్ 30 న రాత్రి 11.30 గంటలకు రేపల్లె రైల్వే స్టేషన్ కు చేరుకోగా ఆ సమయంలో నాగాయలంకకు వెళ్ళలేక రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం చివర నిద్రిస్తుండగా అర్ధరాత్రి సుమారు 1 గంట సమయములో నేరస్థులు నిద్రిస్తున్న వారిని లేపి బాధితురాలి భర్తతో గొడవ పెట్టుకుని అతడి వద్ద ఉన్న రూ. 750 రూపాయలు బలవంతముగా లాక్కొని కొడుతుండడంతో భాదితురాలు అడ్డుపడగా, నేరస్థులు ఆమెను కూడా కొట్టి దూరముగా లాక్కొని వెళ్లి అత్యాచారము చేసినారు. ఈ ఘటన జరుగుతుండగా బాధితురాలి భర్త రేపల్లె పోలీస్ స్టేషన్ కు వచ్చి తెలియ చేయగా పోలీస్ అధికారులు వెను వెంటనే స్పందించి బాధితురాలి భర్తతో రైల్వే స్టేషన్‌కు చేరుకునే లోపు నేరస్తులు పరారి అయ్యారు. గ్యాంగ్ రేప్ ఘటనను సవాలుగా తీసుకున్న దర్యాప్తు చేశామన్నారు. నరసరావుపేట దిశ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి యూ.రవి చంద్రని నియమించారు.. దిశ డి.ఎస్.పి కేసు దర్యాప్తును వేగవంతం చేసి, అప్పటికే అరెస్ట్ కాబడి రేపల్లె సబ్ జైల్ లో రిమాండ్‌లో వున్న నిందితులు పాలుబొయిన విజయకృష్ణ, పాలుచురి నిఖిల్‌తో పాటుగా జైలులో ఉన్న కొందరు ముద్దాయిలను వుంచి నిందితుల గుర్తింపు పెరేడ్ ను మెజిస్ట్రేట్‌తో నిర్వహించగా పిర్యాది బాధితురాలు అసలైన నిందితులను గుర్తించారు. ఈ కేసులో ఒక మైనర్‌ను జువైనల్ హోంకు తరలించారు. ఈ కేసులో డిఎస్‌పిలు రవీచంద్ర, మురళీకృష్ణ, ప్రాసిక్యూటర్ శారదమణిని ఎస్‌పి అభినందించారు. సిఐ సూర్యనారాయణ,అధికారులు, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

మణిపూర్ ఘటనపై ప్రధాని మౌనమేల

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మణిపూర్ దారుణాలపై ప్రధానమంత్రి కేంద్ర ప్రభుత్వం మౌనం ఎందుకని సిపిఎం నాయకులు తమ్మా ప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. మండలంలోని ఖాజా గ్రామంలో బుధవారం మణిపూర్ అంశాలపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై రైతులతో గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మణిపూర్ ఘటనలపై సమాధానం చెప్పలేని కేంద్రం, మోడీ మౌనం వహిస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపికి అధికార దాహం తప్ప ఇతర పక్షాల శ్రేయస్సు పట్టడం లేదన్నారు. రైతాంగ సమస్యలను పట్టించుకోని కేంద్రం కార్పొరేట్ల ఊడిగం చేస్తుందని దుయ్యబట్టారు. మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కారుమురు గోపాల రెడ్డి , గాదె మాధవ రెడ్డి, అపికట్ల ప్రకాశ రావు, గోపాల రెడ్డి, సత్యమా రెడ్డి, పాల్గొన్నారు.

13న చిత్రలేఖనం పోటీలు

ప్రదర్శనకు సిద్ధమవుతున్న కోలాటాలు, నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఈ నెల 13వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి బైపాస్‌రోడ్డులోని అమరావతి ఐకాన్‌లో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కార్యదర్శి గాదె సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం ఉండవల్లి, పెనుమాక గ్రామాలకు సంబంధించిన పాఠశాలల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. మరో టీమ్ తాడేపల్లి రూరల్‌లోని కుంచనపల్లి, ప్రాతూరు గ్రామాల్లోని పాఠశాలల్లో బ్రోచర్లను అందజేశారు. సీనియర్, జూనియర్స్, సబ్ జూనియర్ మూడు విభాగాల్లో పోటీలు జరుగుతాయని చెప్పారు. పోటీల్లో గెలుపొందిన వారికి షీల్డ్స్‌తో పాటు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సాయంత్రం జరిగే బహుమతి ప్రదానోత్సవం సభకు ముందు అమరావతి ఐకాన్‌లో ఇటీవల బాలోత్సవం తరుపున నేర్చుకున్న కోలాటాన్ని ప్రదర్శించనున్నారు. కోలాట శిక్షలో అపార్టుమెంట్ల మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. వివిధ రకాల నృత్య రూపకాలు కూడా ప్రదర్శించనున్నారు.

ఎమ్మెల్యే ఆర్కే రూ.50 వేలు వితరణ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు గ్రామంలో 500 సంవత్సరాల క్రితం నిర్మించిన నాంచారమ్మ అమ్మవారి దేవస్థానం పునరుద్ధరణకు బుధవారం ఎమ్మెల్యే ఆర్కే సహకారంతో రూ. 50 వేలను స్థానిక వైసిపి నాయకులు దేవ స్థానం కమిటీకి అందజేశారు. మంగళ వారం గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించటానికి వచ్చిన ఎమ్మెల్యే ని గ్రామస్తులు దేవస్థానం విషయమై ఆర్థిక సాకారం కోరిన వెంటనే, స్పందించిన ఎమ్మెల్యే సోమవారం వైఎస్‌ఆర్‌సిపి నాయ కుల ద్వారా నగదును ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్ర మంలో వైసిపి గ్రామ నాయకులు కాసినేడి బాజీ గంగాధరరావు, ఇప్పటం సొసైటీ మాజీ అధ్యక్షులు మేకల సాంబశివరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి

మంత్రి ధర్మాన ప్రసాదరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి ధర్మాన ప్రసాద రావు కోరారు. బుధవారం కలెక్టరేట్ లోని డీఆర్సీ సమావేశమందిరంలో గుంటూరు తూర్పు, పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గాల అభివద్ధి పనుల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించి ఓవర్ బ్రిడ్జ్‌లు, ఆర్ యూబీలు, రహదారుల విస్తరణ పనులు, మానససరోవరం, బీఆర్ స్టేడియం, ప్రభుత్వ ఆస్పత్రి యూజీడీ పనుల తదితర అంశాలపై సమీక్ష జరిగింది. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలను కలిపే శంకర్ విలాస్ వద్ద ఉన్న ఓవర్ బ్రిడ్జ్ స్థానంలో నూతన బ్రిడ్జ్ నిర్మాణం, శ్యామలనగర్ రైల్వేగేటు వద్ద ఆర్ యూ బీ నిర్మాణంకు చర్యలు తీసుకోవాలన్నారు. అడవి తక్కెళ్ళ పాడు, వెంగళాయపాలెంలోని టిడ్కో గృహాలను లబ్దిదారులకు వెంటనే అందించాలని, నియోజకవర్గంలో మంజూరు చేసిన రోడ్లు, డ్రైయిన్ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏటి అగ్రహారం, సంపత్ నగర్‌లో మంజూరు చేసిన సబ్ స్టేషన్ల నిర్మాణం కు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏటీ అగ్రహారంలో ఉన్న ఇనాం భూములను నిషేదిత జాబితా నుంచి తొలగించాలని కోరారు. శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని ఆర్ అండ్ బీ రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేయాలని, మరమ్మతులు నిర్వహించాలని, బీఆర్ స్టేడియం, మానస సరోవరం ఆదునీకరణకు చర్యలు తీసుకోవాలని, కాకుమాను వారితోటలో ఉన్న కార్మిక శాఖ స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టాలనీ, స్థానికులు పార్కుగా వినియోగించుకునేల శుభ్రపరచి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలన్నారు. రెడ్డిపాలెంలోని వక్ఫ్ బోర్డు కు చెందిన స్థలంలో మైనారిటీ కళాశాల, మైనార్టీల సంక్షేమం ఇతర కార్యక్రమాలు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ శంకర్ విలాస్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంను రాష్ట్ర స్థాయి ఆర్ అండ్ బీ అధికారుల ద్వారా కేంద్రప్రభుత్వంతో మాట్లాడి మంజూరుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణంకు సంబంధించి అవసరమైన స్థలాలు వెంటనే కేటాయించాలన్నారు. మానససరోవరం పిపిపి విధానంలో అభివృద్ధికి సంబంధించి నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ సమీక్షలో చర్చించిన అంశాలపై ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా, నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగ మనోహర నాయుడు, జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా

- రాజకీయ పార్టీల సమావేశంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లాలో ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా రూపొందించటానికి ఎస్‌ఎస్‌ఆర్ 2024కి సంబంధించి నిర్వహిస్తున్న ప్రీరివిజన్ యాక్టివిటీస్‌లో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాజకీయపార్టీల ప్రతినిధులు భాగస్వాములై అధికారులకు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి కోరారు.బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ , డిఆర్‌ఒ కె.చంద్రశేఖర్‌రావుతో కలిసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024కు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆప్ నుండి డాక్టర్ తాతా సేవాకుమార్, బిఎస్‌పి నుండి సిహెచ్.వాసు, బిజెపి నుండి ఆర్.భాస్కరరావు, సిపిఐ(యం) నుండి వై కష్ణకాంత్, కాంగ్రెస్ నుండి బిళ్ళా సునీల్, టిడిపి నుండి కె.శివరామయ్య పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గత వారంలో చేర్పులకు , తొలగింపులకు , సవరణలకు వచ్చిన క్లెయిమ్‌ల గురించి వివరించారు. గత సమావేశంలో రాజకీయ పార్టీలు ఇచ్చిన సూచనలపై తీసుకున్న చర్యలను వివరించారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారు చేయాలనేదే ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రతి డిలీషన్, అడిషన్‌కు సంబంధించి ఫైల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాపై ఎలాంటి అపోహలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈనెల 22న పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ వుంటుందని పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ తెలిపారు.

అవినాష్ గుప్త నుండి బకాయిలు ఇప్పించాలి

పోలీస్ కమిషనర్‌కు వస్త్రవ్యాపారుల వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

విజయవాడకు చెందిన ఆలయ సిల్క్స్ యజమాని అవినాష్ గుప్తా, ధర్మవరం నుంచి చేనేత వస్త్రాలు విక్రయించి వారికి డబ్బు ఇవ్వకుండా బకాయిలు ఎగ్గొట్టే ప్రయత్నంలో ఉన్నారని బీసీ సంక్షేమ సంఘం నాయకులు బుధవారం విజయవాడ పోలీస్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అవినాష్ గుప్తా నుంచి రావలసిన బకాయిలు ఎవరివి వారికి తిరిగి ఇప్పించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్ రావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ మరియు ధర్మవరం చేనేత వస్త్ర వ్యాపారులు తదితరులు పాల్గొని విజయవాడ పోలీస్ కమిషనర్‌కు వ్రాతపూర్వకంగా మెమొరాండం అందించారు.

నారా లోకేష్ సహకారంతో తాగునీరు సరఫరా

ప్రజాశక్తి -మంగళగిరి

మంగళగిరి పట్టణం 20వ వార్డులోని కొప్పురావు కాలనీ, రత్నాల చెరువు, మంగళగిరి మండలంలోని నవులూరు, తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామంలోని రాధారంగనగర్‌లో నారా లోకేష్ సహకారంతో వాటర్ ట్యాంకర్ల ద్వారా బుధవారం 13 ట్రిప్పుల తాగునీటిని సరఫరా చేశారు. నవులూరుకు 7, రాధారంగనగర్‌కు 4, కొప్పురావుకాలనీ, రత్నాలచెరువుకు ఒక్కొక్క ట్రిప్పు చొప్పున తాగునీటిని సరఫరా చేశారు. తాగునీటిని సరఫరా చేసే పైపు లైన్లు, మోటర్లు మరమ్మతులకు గురికావడంతో రెండు రోజులుగా తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. జలధార పేరుతో మంచినీటి ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేయించారు.

స్థూలకాయంతో సమస్యలనేకం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

స్థూలకాయంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అధికబరువు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.వి శాంతి శ్రీ తెలిపారు. వర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం వర్సిటీ మహిళా వసతి గృహంలో స్థూలకాయం - దాని వలన కలుగు దుష్ఫలితాలు అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శాంతి శ్రీ మాట్లాడుతూ అధిక బరువు రాకుండా జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని సూచించారు. అధిక బరువు వలన డయాబెటిస్, బిపి, క్యాన్సర్, గుండె సమస్యలు, ఏకాగ్రత లోపించడం, హార్మోన్ సమతుల్యత, శరీరంలో వాపులు, వ్యాధి నిరోధక శక్తి తగ్గటం, చదువులో ఏకాగ్రత లేకపోవడం, మొదలైన అనేక సమస్యలు వస్తాయన్నారు. ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలని రోజు కనీసం 30 నిమిషాలు యోగ, శారీరక వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ వెంకటరత్నమ్మ, మహిళా అధ్యయన కేంద్రం సిబ్బంది డాక్టర్ జ్యోతి, షరీఫ్, బ్రహ్మ రెడ్డి, డాక్టర్ షకీలా తదితరులు పాల్గొన్నారు.

కఠోరమైన దీక్షకు ఏకలవ్యుడు నిదర్శనం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఏకాగ్రతకు, కఠోరమైన దీక్షకు ఏకలవ్యుడు ఆదర్శంగా నిలిచారని తాడేపల్లి జిసిఎస్ కన్వీనర్ ఇ.డేవిడ్‌రాజు ఘనంగా నివాళులర్పించారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందు గల ఏకలవ్యుని విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మేకా వెంకటరామిరెడ్డి, సిహెచ్.దుర్గారావు, ఎం.ప్రకాష్, దాసు, సిహెచ్.మధు, పెదగాలయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

14న ఆర్టీసీ పార్సిల్ ఆఫీసు వద్ద బహిరంగ వేలం

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు ఏపీఎస్ఆర్టీసి పార్సిల్ ఆఫీసులో ఈనెల 18న మధ్యాహ్నం 2.30 గంటలకు ఎవరూ క్లైమ్ చేయని పార్సిల్స్ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.రవికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న పాటదారులు బస్టాండ్, పార్సిల్ ఆఫీసు వద్ద జరిగే బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు.

కిట్స్‌లో ఇన్నోవేషన్, రీసెర్చ్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు

త్రిపాఠిని సన్మానిస్తున్న కిట్స్ చైర్మన్, తదితరులు

వింజనంపాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో బుధవారం ఇన్నోవేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ రీసెర్చ్, డెవలప్‌మెంట్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ సిఈఒ, ఎండి అక్షయ్‌కుమార్ త్రిపాఠి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్, సాంకేతికత వేగవంతమైన ప్రపంచంలో పరిశ్రమలను ముందుకు నడిపించే చోదక శక్తి ఆవిష్కరణ అన్నారు. ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యం తాజా ఆలోచనలు, అత్యాధునిక పరిష్కారాల స్థిరమైన మనస్తత్వం, నైపుణ్యాలతో భవిష్యత్ ఇంజినీర్లను సిద్ధం చేయటంలో ఈ కార్యక్రమం గణణీయమైన పురోగతి సాధించిందని చెప్పారు. కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ వివిధ రంగాల్లో ఆవిష్కరణలు, పరిశోధనలలో పాల్గొనే వారికి స్ఫూర్తినివ్వటం, అవగాహన కల్పించటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. కార్యక్రమంలో కాలేజి సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ మొహ్మద్ జాన్‌సైదా పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ కార్మికులకు బ్యాంకు రుణాలు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న మేయర్

గుంటూరు నగర పాలక సంస్థ అవుట్ సోర్సింగ్ కార్మికులకు అండగా ఉంటామని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు అన్నారు. బుధవారం సంపత్ నగర్‌లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆప్కాస్, బ్యాంక్, జిఎంసి అకౌంట్స్ అధికారులతో అవుట్ సోర్సింగ్ కార్మికులకు బ్యాంక్‌లోన్ మంజూరుపై ప్రత్యేక సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై ఎస్. జగన్మోహన్‌రెడ్డి ఆప్కాస్ ద్వారా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతాలు అందేలా చర్యలు తీసుకున్నారని, ఆయన స్ఫూర్తితో గుంటూరు నగర పాలక సంస్థకు వైసిపి పాలక వర్గం వచ్చిన నాటి నుండి కార్మికుల పక్షాన నిలుస్తుందన్నారు. ప్రతి అవుట్‌సోర్సింగ్ కార్మికునికి బీమా సౌకర్యం కల్పించి, బీమా ప్రీమియం జిఎంసి చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. అలాగే కార్మికులకు కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, ఆరోగ్య అవసరాలకు ఉపయోగపడేలా తక్కువ వడ్డీకి బ్యాంక్ రుణాలు ఇప్పించేందుకు కూడా కషి చేస్తున్నామన్నారు. బ్యాంకర్స్ కూడా కార్మికులకు రుణాలు ఇవ్వడానికి పెద్ద మనస్సుతో ముందుకు రావాలని కోరారు. సమావేశంలో అప్కాస్ జనరల్ మేనేజర్ నాగ ప్రసాద్, హెచ్.ఆర్. మేనేజర్ డేనియల్, యూనియన్ బ్యాంకు రీజినల్ సీనియర్ మేనేజర్ గోపీచంద్, హిందూ కాలేజి బ్రాంచ్ మేనేజర్ త్రివేణి, జిఎంసి అకౌంటెంట్ రవికిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

వివిఐటిలో బెదురులంక చిత్ర యూనిట్ సందడి

విద్యార్థులతో కలిసి నత్యం చేస్తున్న హీరో, హీరోయిన్లు

ప్రజాశక్తి - తెనాలి : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో 'బెదురులంక' చిత్రం యూనిట్ బుధవారం సందడి చేసింది. ఆర్ఎక్స్ 100 ఫేమ్ కార్తికేయ హీరోగా, నేహా శెట్టి హీరోయిన్గా లౌక్య ఎంటర్టైన్మెంట్ సమర్పణలో క్లాక్ దర్శకత్వంలో గ్రామీణ వాతావరణం లో తెరకెక్కిన బెదురులంక చిత్రం ఈనెల 25న విడుదల కానుంది. చిత్రం ప్రచార కార్యక్రమంలో భాగంగా కళాశాలకు వచ్చిన చిత్రం హీరో హీరోయిన్లు విద్యార్థులతో కలిసి నత్యం చేసి సందడి చేశారు. విద్యార్థులు వారితో సెల్ఫీలకు ఫోజులిచ్చారు. హీరో కార్తికేయ మాట్లాడుతూ చిత్రంలో కామెడీ, ఫైట్స్, పాటలు, కథ అన్ని వర్గాలను ఆకర్షిస్తుందని చెప్పారు. హీరోయిన్ నేహా శెట్టి మాట్లాడుతూ ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పాటలకు విశేష స్పందన లభిస్తుందని చెప్పారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బాక్సింగ్ ప్లేయర్‌కు తులసి ధర్మచరణ్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుంటూరు

చెక్కును అందచేస్తున్న తులసి ధర్మచరణ్

నంబూరు గ్రామానికి చెందిన నేషనల్ కిక్ బాక్సింగ్ ప్లేయర్ ప్రత్తి పవన్ కుమార్‌కు వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ రూ.25వేలు ఆర్థిక సాయాన్ని వేద సీడ్స్ కార్యాలయంలో బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా ధర్మచరణ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నవంబర్ 17 నుంచి 27 వరకు పోర్చుగల్‌లో జరిగే వరల్డ్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో మ్యూజికల్ ఫాం విభాగంలో పవన్ కుమార్ ఇండియా నుంచి ఎంపిక అయినందున అతనికి అవసరాల నిమిత్తం ఈ మొత్తం అందచేసినట్లు చెప్పారు. పవన్ ఎంతో ప్రతిభావంతుడని, ప్రస్తుతం వెనిగండ్లలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూనే కిక్ బాక్సింగ్‌లో శిక్షణ పొంది జాతీయ స్థాయికి ఎదగటం అభినందనీయమన్నారు. కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని చెప్పటానికి పవన్ కుమార్ ఒక ఉదాహరణ అని చెప్పారు. మట్టిలో మాణిక్యం లాంటి ఈ క్రీడాకారుడికి ప్రతి ఒక్కరు ఆర్థికంగా సాయాన్ని అందచేసి తోడ్పాటునివ్వాలని కోరారు. కార్యక్రమంలో పవన్ కుమార్ తల్లిదండ్రులు, తోట రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో మాట్లాడుతున్న జేసీ రాజకుమారి

పల్నాడు జిల్లా నరసరావుపేట సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్

విద్యతోనే గిరిజనుల జీవితాల్లో మార్పు

గుంటూరు, పల్నాడు జిల్లాలో ఘనంగా ఆదివాసీ దినోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

గిరిజన, ఆదివాసులు తమ పిల్లలను విద్యావంతులు చేయటం ద్వారా మంచి భవిష్యత్తు వుంటుందని, గిరిజనుల అభివృద్ధికి చదువు ఒక్కటే మార్గమని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం పేర్కొన్నారు. బుధవారం రెవెన్యు కళ్యాణ మండపంలో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ఏసురత్నం, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, గుంటూరు పశ్చిమ నియోజవర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరిధరరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవితో కలిసి పాల్గొన్నారు. తొలుత ప్రజాప్రతినిధులు, అధికారులు సేవాలాల్ మహరాజ్, ఏకలవ్యుడు, బి.ఆర్. అంబేద్కర్, వెన్నలకంటి రాఘవయ్య, చెంచు లక్ష్మీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఆదివాసిలు విభిన్న సంస్కృతి, సాంప్రదాయాలు పాటిస్తూ, అటవీ వనరులను రక్షిస్తూ, చేతి వృత్తుల ద్వారా జీవనోపాది పొందుతున్నారని, ఆదివాసీ మహిళలు మంచి నైపుణ్యం కలవారని, వారికి స్వయం ఉపాధి కల్పించి చేయూత అందించాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గిరిజన ప్రజలు రోజువారీ జీవన శైలిలో విద్య, వైద్యం, విజ్ఞానం, ఆర్థిక సమస్యలపై చర్చించి ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం 9వ తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించిదన్నారు. గుంటూరు, అడవి తక్కెళ్లపాడులో రూ.3 కోట్లతో నిర్మిస్తున్న గిరిజన భవన్ పూర్తి కావచ్చదని, దానిని ప్రారంభించిన తర్వాత గిరిజనులకు సంబంధించిన కార్యక్రమాలను అక్కడే జరుపుతామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌రావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, జిల్లా ఇంచార్జ్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మధుసూదన్‌రావు, కుమ్మరి శాలి వాహన కార్పొరేషన్ చైర్మన్ మండెపూడి పురుషోత్తం, ఏ.పి. టిడ్కో డైరెక్టర్ కానూరి నాగేశ్వరి వివిధ గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఆదివాసీల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా నరసరావుపేట భువనచంద్ర టౌన్ హాల్‌లో ప్రపంచ ఆదివాసీల దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి హాజరవ్వగా, ప్రత్యేక అతిధులుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా, నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. గిరిజనుల మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల ఐఐటీలో సీటు సాధించిన గిరిజన యువతి రమావత్ గ్రేస్ ఏంజిల్ భాయి కు రూ.1 లక్ష ఆర్థిక సాయం అందించామన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 550 పైగా మార్కులు సాధించిన గిరిజన విద్యార్థి ఉన్నత చదువులకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇటీవల పల్నాడు జిల్లాలోని పలు గిరిజన ప్రాంతాలను సందర్శించానని, రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామం, చెంచు కాలనీలో 20 కుటుంబాల వారు వలస వెళ్లినట్లు గమనించానన్నారు. వారి పిల్లలకు చదువులు లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకొని వెంటనే వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా గిరిజనులకు చేస్తామని, సమస్యలతో ఇబ్బందులు పడుతున్న గిరిజనులు నేరుగా తనను సంప్రదించవచ్చునని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అ అనంతరం రాజుపాలెం మండలం నెమలిపురి గ్రామానికి చెందిన 14 మంది గిరిజనులకు 30.08 ఎకరాలు, మాచవరం మండలం, చెన్నాయ పాలెం గ్రామానికి చెందిన 40 మంది గిరిజనులకు 89.19 ఎకరాల భూమికి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలను అతిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. పల్నాడు జిల్లాలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా, నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి వరలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి దుర్గాబాయి, జిల్లా క్రాంతి పదం అధికారి బాలు నాయక్, ప్రజా ప్రతినిధులు శ్రీను నాయక్, రామకష్ణ నాయక్, కాలు నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి రామచంద్రరావు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో పలు కళాశాలల్లో వనమహోత్సవం

కిట్స్ కళాశాలలో ..

ప్రజాశక్తి-గుంటూరు

వట్టిచెరుకూరు మండలం, విజనంపాడులో కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్, హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మేరా మట్టి-మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవం నిర్వహించారు. అలాగే విజనంపాడు గ్రామంలో 75 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు, గ్రామ సర్పంచ్ నార్నె రాజ్యలక్ష్మి ప్రారంభించారు. అలాగే ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, హెల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, కాలేజి సెక్రెటరీ కోయి శేఖర్, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చంద్రారెడ్డి, ఎంపిటిసి సుజాత పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ అండ్ జెసిలో ..

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతి పౌరుని దేశభక్తే లక్ష్యంగా ప్రధాని మోదీ చేపట్టిన బృహత్తర కార్యక్రమం మేరీ మాటి- మేరీ దేశ్ కార్యక్రమం అని ఆర్‌విఆర్ అండ్ జెసిఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని బుధవారం కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. తొలుత అమర వీరులను స్మరించారు. కార్యక్రమంలో కాలేజి సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎం.సుధాకర్, డాక్టర్ జి.రామ్ మోహన్‌రావు, డాక్టర్ వి.రామ్ కోటేశ్వరరావు, డాక్టర్ ఎస్.రాధిక తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు ఆర్‌విఆర్‌లో

జెకెసిలో మొక్కలునాటుతున్న సిబ్బంది

జెకెసి కాలేజి ఆధ్వర్యంలో ..

ప్రజాశక్తి-గుంటూరు

నామట్టి-నాదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం జెకెసి కాలేజి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సమ్మర్‌పేట రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నాగేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచటం ద్వారా కాలుష్యాన్ని నివారించొచ్చన్నారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ స్మితా పద్మజ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కాలేజి డైరెక్టర్ ఎస్ఆర్‌కె ప్రసాద్, వైస్ ప్రన్సిపాల్ పి.గోపిచంద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ డి.రాము, కె.చరణ్‌చౌదరి, ఎల్.అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.